# ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

పరిపాలనా భవనం, రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030

## రైతు సేవలో వ్యవసాయ విశ్వవిద్యాలయం

రాష్ట్రమంతా విస్తరించి వున్న 9 వ్యవసాయ కళాశాలలు ఒక్కో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, గృహవిజ్ఞాన కళాశాల, ఆహార విజ్ఞాన మరియు సాంకేతిక పరిజ్ఞాన కళాశాల, 11 పాలిటెక్నిక్ కళాశాలల ద్వారా బోధన కార్యాక్రమాలను నిర్వహించుచున్నది.

డిగ్రీస్థాయిలో కొత్తగా బి.టెక్ (ఫుడ్‌సైన్స్) మరియు బి.ఎస్సీ. (కమర్షియల్ అగ్రికల్చరల్ మరియు బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్సులను, స్నాతకోత్తర కోర్సు స్థాయిలో అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్, బయోటెక్నాలజీ, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్వీరాన్‌మెంట్ సైన్స్ మరియు ఎం.టెక్ వ్యవసాయ ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టింది. రాష్ట్రాన్ని 9 వ్యవసాయ వాతావరణ మండలాలుగా విభజించి, అందులో 46 పరిశోధన స్థానాలను నెలకొల్పి ఆ మండల స్థితిగతులకు అనుగుణంగా పరిశోధనా కార్యక్రమాలు చేపట్టుచున్నది. విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నిర్విరామంగా కృషిసల్పి ఇప్పటివరకు వివిధపంటలలో 328 అధిక దిగుబడినిచ్చే రకాలు - హైబ్రిడ్‌లను విడుదల చేశారు. ఈ రకాలు దేశం నలుమూలల రైతుల మన్ననలు పొందుచున్నవి.

రైతు సోదరుల ప్రయోజనార్థం ఈ విశ్వవిద్యాలయం వారు బ్రీడర్, ఫౌండేషన్, విత్తనములను పంపిణీ చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రతికూల వాతావరణ పరిస్థితులలో ప్రత్యామ్నాయ వంటల సాగపై ప్రణాళికను తయారుచేసి రాష్ట్ర వ్యవసాయశాఖకు అందజేస్తుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతరైతాంగానికి నూతన సాంకేతిక పరిజ్ఞానమును ఎప్పటికప్పుడు అందించుటకై రాష్ట్రమంతటా 22 ఏరువాక కేంద్రాలు, 12 కృషి విజ్ఞాన కేంద్రాలు, వ్యవసాయ సమాచార మరియు ప్రసార కేంద్రం, విస్తరణ విద్యాసంస్థ, వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన సమాచార కేంద్రం మరియు ఎలక్ట్రానిక్‌వింగ్, వీడియోకాన్ఫరెన్స్ వంటి విభాగాలు స్థాపించబడినవి.

రాష్ట్ర రైతు సోదరులకు కాలానుగుణంగా సమాచారాన్ని అందించుట కొరకు క్షేత్రనిర్ధారణ సందర్శనలు, శిక్షణా కార్యక్రమాలు, రైతు సదస్సులు, గ్రామాల దత్తత వంటి విస్తరణ కార్యక్రమాలు విరివిగా చేపట్టుచున్నది.

రైతు పొలాల్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ సహాకారంతో నిర్విఘ్నంగా నిర్వహించుచున్నది. ప్రతి ఏటా తెలుగు సంవత్సరాది నాడు వెలువడే "వ్యవసాయ పంచాంగం" అనే ప్రచురణ రైతులకు కావాల్సిన వ్యవసాయ సమాచారమును అందించడంలో తనవంతు కృషి చేయుచున్నది.

రైతు తన పంట పొలంలోని సమస్యలకు ఏ సమయంలోనైనా పరిష్కారం పొందుటకు యూనివర్సిటీ వారు కిసాన్ కాల్‌సెంటర్ (టోల్ ఫ్రీ నం.1551) మరియు కాల్‌సెంటర్‌ను (టోల్‌ఫ్రీ నెం. స్థాపించినారు.

| డా॥ పోచయ్య మరారి | డా॥ పి. రాఘువరెడ్డి |
|---|---|
| రిజిస్ట్రార్ | ఉపకులపతి |

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

విభాగాలు స్థాపించుట

రాష్ట్ర రైతు సోదరులకు కాలానుగుణంగా సమాచారాన్ని అందించుట కొరకు క్షేత్రనిర్ధారణ సందర్శనలు, శిక్షణా కార్యక్రమాలు, రైతు సదస్సులు, గ్రామాల దత్తత వంటి విస్తరణ కార్యాక్రమాలను విరివిగా చేపట్టుచున్నది.

రైతు పొలాల్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ సహాకారంతో నిర్విఘ్నంగా నిర్వహించుచున్నది.

లకు విఘాతం కలిగినా సరే, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, సుంకాల విషయంలో తన పట్టు సడలరాదన్నదే ప్రభుత్వ సంకల్పమని దీన్నిబట్టి స్పష్టమవుతోంది. రైతులు వ్యవసాయోత్పత్తులు చేయాలికానీ, వాటికి ప్రోత్సాహక ధరలు ఆశించరాదని ప్రభుత్వం చెప్పదలచుకున్నట్టు కనిపిస్తోంది. ప్రొఫెసర్ ఎం.ఎస్.స్వామినాథన్ సారథ్యంలోని జాతీయ రైతు కమిషన్ (ఎన్.సి.ఎఫ్.) సిఫార్సులను, వ్యవసాయంపై పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫార్సులనూ ప్రభుత్వం పక్కన పెట్టడమే ఇందుకు రుజువు. రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం మరోసారి పాతరేసిందనేది నిస్సందేహం.

## ప్రమాదంలో ఆహారభద్రత

న్యూఢిల్లీలోని అర్థగణాంక విభాగం (డి.ఇ.ఎస్.) వివిధ రాష్ట్రాల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో పనిచేసే కేంద్రాల ద్వారా ఆయా పంటల వ్యయాలకు సంబంధించి గణాంక వివరాలు సేకరిస్తుంది. కానీ ఈ ప్రక్రియ రైతుల వాస్తవ వ్యయాలను ప్రతిఫలింపజేయడంలేదు. పంట వ్యయాలకు సంబంధించి గణాంక వివరాల సేకరణకు నియమించిన సిబ్బందిలో పారదర్శకత, జవాబుదారీతనం, బాధ్యతా కొరవడ్డాయి. కుటుంబమంతా కలిసి పనిచేస్తున్నా, పశువులూ పనిలో భాగం పంచుకొంటున్నా, ఇతరత్రా ఎంతో శ్రమశక్తి వినియోగమవుతున్నా - వ్యవసాయ వ్యయాల్లో దాన్ని గణించడం లేదు. రైతులకు కానీ, రైతు సంఘాలకు కానీ ఇలాంటి పద్ధతి ఉందని తెలియదు. ఉత్పత్తి వ్యయాలు ఎక్కువగా ఉన్నాయని నిర్ధారించిన సి.ఎ.సి.పి. ఆ మేరకు కనీస మద్దతు ధర చెల్లించాలని సిఫార్సు చేసినా- కేంద్రప్రభుత్వం మోకాలడ్డుతోంది. సి.ఎ.సి.పి.కి చట్టబద్ధ హోదా లేక పోవడంతో ఎంతమాత్రం ప్రోత్సాహకరం కాని కనీస మద్దతు ధరలు నిర్ణయిస్తోంది. రైతులు పంట ఉత్పత్తులను అయినకాడికి గిట్టుబాటుగా ఉండాలంటే కనీస మద్దతు ధరలు హేతుబద్ధంగా ఉండాల్సిందే. అందుకు అనుగుణంగా మద్దతు ధరల వ్యవస్థ అంతటినీ ప్రక్షాళన చేసి, పారదర్శక విధానాలు రూపొందించాలి. ఆ ప్రక్రియలో రైతు సంఘాల ప్రతినిధులకు భాగం కల్పించాలి. సి.ఎ.సి.పి.కి చట్టబద్ధ హోదా ఇవ్వాలి. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రోత్సాహక కనీస మద్దతు ధరలు లేకపోవడంవల్ల లక్షల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో చిక్కుకుంది. దేశ ఆహార భద్రత ప్రమాదంలో పడింది. పరిస్థితి చక్కబడాలంటే ప్రభుత్వం తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. వ్యవసాయ స్థాయీ సంఘం, అలగ్ కమిటీ, స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సుల అమలుకు కృషిచేస్తామని హామీ ఇచ్చే అభ్యర్థులకే వచ్చే ఎన్నికల్లో ఓటువేయడం ద్వారా బ్యాలెట్ శక్తిని రైతులోకం చాటుకోవాలి.

(రచయిత భారతీయ రైతు సంఘాల సమాఖ్య సలహాదారు)

ధాన్యాలకూ వర్తింపజేశారు. ధరలు న్యాయబద్ధంగా, లాభసాటిగా ఉండేలా సలహాలు ఇవ్వవలసిందిగా కమిటీని కోరారు. వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు నిరంతరం న్యాయబద్ధమైన, లాభసాటి ధరలు నిర్ణయించేందుకు వ్యవసాయ ధరల కమిషన్ పేరుతో శాశ్వత సంస్థను ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వం 1965లో నిర్ణయించింది. 1985లో దాని పేరును వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ (సి.ఎ.సి.పి.)గా మార్చారు.

వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు: వ్యయ పరిమాణాలు, తీరుతెన్నుల వివరాల సేకరణ కోసం భారత ప్రభుత్వం వివిధ పంటలకు కనీస మద్దతు ధరల విధానాన్ని ప్రకటించకతప్పలేదు. అన్ని రాష్ట్రాల్లో ఏకరూప పద్ధతులను అనుసరించాలంటే- ప్రధాన పంటలన్నింటికి సంబంధించి వ్యయ అంచనాలను నిరంతర ప్రాతిపదికపై రూపొందించడం తప్పనిసరైంది. డాక్టర్ జోషీ సారథ్యంలోని సాంకేతిక స్థాయీ సంఘం ఈ అవసరాన్ని గుర్తించింది. 'భారత దేశంలో ప్రధాన పంటలు పండించేందుకు అయ్యే వ్యయాల అధ్యయనానికి సమగ్ర పథకం (సి.ఎస్.)' ప్రారంభించాలని 1967లో సిఫార్సు చేసింది. ఈ సిఫార్సుకు అనుగుణంగా వ్యవసాయ మంత్రిత్వశాఖ అర్థగణాంక విభాగం (డి.ఇ.ఎస్.) 1970-71లో పూర్తి స్థాయి కేంద్ర పథకంగా దీన్ని ప్రారంభించింది. అప్పటి నుంచి 19 రాష్ట్రాల్లో ఈ పథకం అవిచ్ఛిన్నంగా కొనసాగుతోంది. మొదట్లో వరి, గోధుమలే ఈ పథకంలో ఉన్నప్పటికీ- కనీస మద్దతు ధర ఖరారు చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని తరవాత ఇతర ప్రధాన పంటలనూ అందులో చేర్చారు. ప్రస్తుతం 25 పంటల విషయంలో కనీస మద్దతు ధరల విధానం అమలు చేస్తున్నారు. సమగ్ర విధానంలో లోపాలు ఉన్నాయని, దాని అమలు తీరు పక్కాగా లేదని విమర్శలు వచ్చిన దరిమిలా పంటల వ్యయ అంచనాలకు సంబంధించిన విధి విధానాలు తదితర అంశాల సమీక్షకు ప్రభుత్వం 1980లో డాక్టర్ ఎస్.ఆర్. సేన్ అధ్యక్షతన నిపుణుల ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. డాక్టర్ సేన్ కమిటీ చేసిన సిఫార్సుల్లో రెండు కీలకమైనవి. నమూనా కోసం ఏదో ఒక పంటను కాకుండా వివిధ రకాల పంటలను పరిగణనలోకి తీసుకోవాలన్నది మొదటి సిఫార్సు. రెండో సిఫార్సు క్షేత్రీయ కార్యక్రమ పర్యవేక్షణకు సంబంధించినది. ప్రతి అయిదుగురు క్షేత్ర కార్యనిర్వాహకులకు ఒక పర్యవేక్షకుడిని నియమించడం ద్వారా మార్గదర్శక, పర్యవేక్షక వ్యవస్థను పటిష్ఠం చేయాలని కమిటీ సూచించింది. భారత దేశంలో ప్రధాన పంటల వ్యయాల అధ్యయనానికి సవరిత సమగ్ర పథకాన్ని ప్రభుత్వం 1981-82లో ప్రవేశ పెట్టింది. మొదటి పథకం కన్నా ఇది మెరుగైనదే అయినప్పటికీ- శ్రమ శక్తికి విలువ కట్టడం, భూమి కిరాయిని గణించడం, యాజమాన్య వ్యయాల వంటి విషయాల్లో వివాదాలు కొనసాగాయి. దానిపై ప్రభుత్వం 1990లో ప్రొఫెసర్ సిహెచ్.హనుమంతరావు నేతృత్వంలో మరో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. వ్యవసాయశాఖ అర్థగణాంక విభాగం పంట వ్యయాల అంచనాకు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానానికి ప్రాతిపదిక ఆ కమిటీ సిఫార్సులే.

కనీస మద్దతు ధరల పథకం కింద రూపొందించిన విధి విధానాలు సమగ్రంగా ఉన్నట్లే కనబడుతున్నప్పటికీ, ఈ పథకంలోని ఏ నిబంధననూ సక్రమంగా ఆచరణలో పెట్టలేదు. పైగా స్ఫూర్తికి విరుద్ధంగా, రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వాటిని వాడారు. లోటుపాట్లను పరిహరించి పంటల వ్యయపథకం విధివిధానాల్లో పారదర్శకత తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలని పలు కమిటీలు సిఫార్సు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. రైతులకు మద్దతు ధరలు దక్కలేదు. వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ సిఫార్సు చేసిన కనీస మద్దతు ధరలు తప్పనిసరిగా అమలు చేయాల్సినవి కావు. దాంతో విధాననిర్ణేతలు రైతుల వాస్తవిక వ్యయాలను పరిగణనలోకి తీసుకొనకుండా రాజకీయపరమైన మద్దతు ధరలు ప్రకటించసాగారు. దాంతో రైతు సంఘాల వారు, రైతులూ గళమెత్తారు. వ్యవసాయ వ్యయాల పథకాన్ని పారదర్శకంగా రూపొందించి, వ్యవసాయ ఉత్పత్తులకు ప్రోత్సాహక కనీస మద్దతు ధరలు ఖరారు చేయడానికి వీలుగా వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్‌కు చట్టబద్ధ హోదా కల్పించాలని కోరారు. దరిమిలా ప్రభుత్వం అలగ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ పంటలకు కనీస మద్దతు ధరల ఖరారుకు సంబంధించి విధివిధానాలను అధ్యయనంచేసి, సుంకాల విధానంపై సలహాలు ఇచ్చే బాధ్యతను కమిటీకి అప్పగించారు. వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ (సి.వి.సి.పి.)కి చట్టబద్ధ హోదా కల్పించడంపై కమిటీ చేసిన కీలక సిఫార్సును ప్రభుత్వం కరాఖండిగా తోసిపుచ్చింది. ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం రైతులకు, రైతు సంఘాలకు ఆగ్రహం కలిగించింది. ప్రభుత్వం సి.ఎ.సి.పి.కి చట్టబద్ధ హోదా కల్పించి ఉంటే, వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి వీలయ్యేది. అలా చేయకపోవడంవల్ల కనీస మద్దతు ధరలను పెంచే అవకాశం దానికి లేకుండా పోయింది. రైతుల ప్రయోజనా